సాక్షి
అనకాపల్లి
సోమవారం ı 13 ı ఫిబ్రవరి ı 2023



రామ్‌చరణ్ సందడి

శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఆర్‌సీ 15 సినిమా షూటింగ్‌లో నటుడు రామ్‌చరణ్ పాల్గొన్నారు. 10లో



కష్టపడితే అనుకున్నది సాధ్యం

కష్టపడితే అనుకున్నది సాధించవచ్చని 'సాక్షి' ప్రీమియర్ లీగ్ ప్రాంతీయ పోటీలకు విచ్చేసిన కలెక్టర్ మల్లికార్జున అన్నారు. 8లో



కేజీహెచ్‌కు న్యూ లుక్

పేదల ఆస్పత్రిగా పేరొందిన కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన సౌకర్యాలతో కూడిన వైద్యం అందుతోంది. 8లో

రబీలో కొత్త ఒరవడి

- వంట మార్పిడిపై వ్యవసాయ శాఖ ప్రచారం
- గణనీయంగా పెరిగిన అపరాల సాగు
- గిట్టుబాటు కావడంతో రైతుల ఆసక్తి



ఒమ్మలి ప్రాంతంలో వేస్తున్న రబీ వరినాట్లు

మాడుగుల రూరల్: జిల్లా రైతాంగం పంట మార్పిడి దిశగా ముందడుగు వేసింది. కర్షకులను కార్యోన్ముఖులను చేయడంలో వ్యవసాయ శాఖ శ్రమ ఫలించింది. రబీ సీజన్‌లో ఈసారి రైతులు అపరాల సాగును పెద్ద ఎత్తున చేపట్టారు. పంట మార్పిడి విధానంలో ఆరుతడి పంటలు వెయ్యాలని వ్యవసాయశాఖ సూచనలతో గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది విస్తృత ప్రచారం చెయ్యడంతో ఇది సాధ్యమైంది. ఈ ఏడాది రబీలో వరి పంటతోపాటు అపరాలు, కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించారు. మార్కెట్‌లో అపరాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఖరీఫ్ వరి పంటలు కోసిన వెంటనే రైతులు మినుములు, పెసలు, పిల్లి పెసర, నువ్వులు, కంది, ఉలవలు, అలసందలు, బొబ్బర్లతోపాటు భూసార పెంపుదలకు జనుము పంట వేశారు. దీంతోపాటు పొద్దుతిరుగుడు పంటను వేశారు. తాండవ, రైవాడ, పెద్దేరు, తారకరామ, గొర్రెగెడ్డ, ఉరకగెడ్డ, కోనాం తదితర జలాశయాల్లో నీటి నిల్వలు పుష్కలంగా వుండటం వల్ల రిజర్వాయర్ల ఆయకట్టు దిగువన వరి పంట వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 5,500 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా, నేటి వరకు 3,900 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. గత ఏడాది 3,200 ఎకరాల్లో వరి పండించారు. ఈ నెలాఖరు నాటికి సాధారణ విస్తీర్ణాన్ని అధిగమించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్‌రావు తెలిపారు. అలాగే అపరాలు జిల్లావ్యాప్తంగా 29 వేల ఎకరాల్లో వేశారు. ప్రధానంగా మినుములు, పెసలు, పిల్లి పెసర, అలసందలు, ఉలవలు, కందులు, నువ్వులతోపాటు పొద్దుతిరుగుడు, జనుము పంట వేశారు. వీటితోపాటు సుమారు 10 వేల ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. విద్యుత్ మోటారు పంపు సెట్లు ఉన్న చోట, నీటి నిల్వలు ఉన్న చోట వంగ, టమాటా, బరబాటి, బీర, చిక్కుడు, బెండ, ఇతర ఆకు కూర పంటలు వేశారు. రైతులు అదనపు ఆదాయాన్ని సముపార్జిస్తున్నారు. అపరాల సాగు గత ఏడాది 22 వేల ఎకరాలు కాగా.. ఈసారి 29 వేల ఎకరాల్లో పండిస్తున్నారు.

రబీ సాగు పెరిగిందిలా..

వరి	
గత ఏడాది	3,200 ఎకరాలు
ఈసారి	5,500 ఎకరాలు
అపరాలు	
గత ఏడాది	22 వేల ఎకరాలు
ఈసారి	29 వేల ఎకరాలు



కె.జె.పురంలో వేసిన మినుము పంట

ఫలించిన ఆర్బీకే సిబ్బంది కృషి

ఖరీఫ్ సీజన్‌లో పంట వేసిన తర్వాత రబీ సీజన్‌లో మరో పంట వేయడం వల్ల భూసారం పెరుగుతుందని, వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు వెయ్యాలని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో రబీలో అపరాల పంట సాగు పెరిగింది. మెట్ట భూమిలో ఎక్కువగా కంది, ఉలవలు, ఆలసందర, బొబ్బర్ల సాగుపై రైతులు దృష్టి సారించారు. ఈ ఆరుతడి పంటలకు పూర్తి స్థాయిలో నీటి సదుపాయం లేకపోయినా సరే ఎక్కువ దిగుబడి వస్తుంది. ఎక్కువగా గిరిజన గ్రామాల్లో ఈ పంటలు పండిస్తున్నారు. ఖరీఫ్ వరి కోతలు కోసే సమయంలో అపరాలను వెదజల్లడంతో ప్రస్తుతం పంట ఏపుగా పెరిగింది. వచ్చే నెలాఖరు నాటికి మినుములు, పెసలు, పంట తియ్యనున్నారు. ఆరుతడి పంటల వల్ల భూసారం ప్రతి ఏటా పెరుగుతుందని వ్యవసాయ వీఏఏలు, వీహెచ్ఏలు, గ్రామాల్లో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. వీటి ఫలితంగానే అపరాల సాగు జిల్లాలో గణనీయంగా పెరిగింది.



గాదిరాయిలో సాగవుతున్న జనుము

వ్యవసాయ శాఖ ప్రచారం



ఆరుతడి పంటలు వెయ్యాలని వ్యవసాయ సిబ్బంది విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా అపరాల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పంట మార్పిడి విధానం వల్ల భూసారం పెరుగుతుంది. జిల్లావ్యాప్తంగా రబీ సీజన్‌లో 29 వేల ఎకరాల్లో అపరాలు సాగు చేస్తున్నారు. దీంతోపాటు 5,500 ఎకరాల్లో వేసిన రబీ వరి పంట ఈ నెలాఖరుకు పూర్తి కావచ్చు. ఇంతవరకు 3,800 ఎకరాల్లో వరినాట్లు వేశారు.

– బి.మోహన్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి

అపరాలు, కూరగాయల సాగు బాగుంది



ఈ ఏడాది అపరాల సాగుతోపాటు కూరగాయల సాగు బాగుంది. నీటివనరులున్న చోట, విద్యుత్ మోటారు పంపు సెట్లు ఉన్న చోట కూరగాయలు సాగు చేస్తున్నాం. ఈ ఏడాది ధాన్యానికి రేటు పెరగడం వల్ల రబీ వరిని కూడా నీటి ఆధారం ఉన్న చోట ఎక్కువగా సాగు చేస్తున్నాం.

– పోతుబంది రాజుబాబు, రైతు, ఎం.కోటపాడు, మాడుగుల మండలం

మంచి బస్సులతో జాతర స్పెషల్ సర్వీసులు

ఆర్టీసీ జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ అప్పలనాయుడు



సిబ్బందికి సూచనలు చేస్తున్న డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ అప్పలనాయుడు

నర్సీపట్నం: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతర్లకు తిప్పే ప్రత్యేక బస్సుల కండిషన్ మెరుగుపరచాలని ఆర్టీసీ జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ బి.అప్పలనాయుడు గ్యారేజీ సిబ్బందికి సూచించారు. ఆదివారం ఆయన స్థానిక ఆర్టీసీ డిపోను సందర్శించారు. గ్యారేజ్‌లోని బస్సుల కండిషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యారేజీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కల్యాణపులోవ, ధారమట్టం జాతర్లకు డిపో నుంచి 50 ప్రత్యేక బస్సులు తిప్పటం శుభ పరిణామం అన్నారు. బస్సులు మార్గం మధ్యలో మరమ్మతులకు గురైతే ప్రయాణికులు ఇబ్బందులు పడతారన్నారు. బస్సులు ఎక్కడా ఆగిపోకుండా భక్తులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. స్పేర్ పార్ట్స్ ముందుగా సిద్ధం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎంఎస్ఎస్.ధీరజ్‌కు సూచించారు.

శతాధిక వృద్ధుడికి సత్కారం

- ఘనంగా జన్మదిన వేడుకలు



అప్పారావును సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎటపాక: వెంకటరెడ్డిపేట గ్రామానికి చెందిన అద్దండి అప్పారావు వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆయనకు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాదిరెడ్డి కుటుంబానికి చెందిన వారు ఆయనకు కల్యాణం, తదితర పూజా కార్యక్రమాలు చేసి పాదాభిషేకం చేశారు. అనంతరం ఆయనకు శాలువాతో సత్కరించి, ఆయన జీవిత విశేషాలు కలిగిన జ్ఞాపికను అందజేశారు.

న్యూస్‌రీల్

మన్యాన్ని తలపించిన మైదాన ప్రాంతం

- దట్టమైన పొగమంచులో వాహన చోదకుల ఇబ్బందులు



మంచులో లైట్లు వేసుకుని చోడవరం పట్టణంలోకి వస్తున్న వాహనాలు

చోడవరం: పాడేరు ఏజెన్సీకి ముఖద్వారంగా ఉన్న చోడవరం పరిసర ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున పొగమంచు దట్టంగా కురిసింది. ఈ సమయంలో మన్యాన్ని తలపించే ఎన్నో ప్రకృతి అందాలు మైదాన ప్రాంత ప్రజలను కనువిందు చేశాయి. మూడేళ్లలో ఎప్పుడూ లేనంత పొగమంచు కురుస్తూ మైదాన ప్రాంత ప్రజలను చలితో వణికించింది. శనివారం రాత్రి ఉష్ణోగ్రతలు 12డిగ్రీల సెల్సియస్‌కు పడిపోగా, ఉదయం 9 గంటలైనా ఉష్ణోగ్రతలు పెద్దగా పెరగలేదు. పొగమంచు కమ్ముకోవడంతో గ్రామాలే కనిపించని పరిస్థితి నెలకొంది. ఉదయం 8 గంటలు దాటినా రోడ్లపై ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించలేనంతగా మంచు కురుస్తుండటంతో హెడ్ లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు.

మహా శివరాత్రికి విశేష ఏర్పాట్లు



విశాఖ నక్కవానిపాలెంలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం

విశాఖ: మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాల్లో విశేష ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 18న శని త్రయోదశి కూడా రావడంతో పరమేశ్వరుడికి, నవ గ్రహాలకు పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఆ రోజు పూర్ణామార్కెట్‌లోని శ్రీ దుర్గాలమ్మ ఆలయం, అప్పికొండ శివాలయానికి వేల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వీటితో పాటు మరో 15 శివాలయాలకు భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష అధికారులను ఆదేశించారు.

ఘనంగా శ్రీనృసింహ హోమం



నృసింహ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ నృసింహ హోమం ఘనంగా జరిగింది. లక్ష్మీనృసింహస్వామి జన్మ నక్షత్రమైన ప్రతీ స్వాతి నక్షత్రం రోజున సింహగిరిపై నృసింహ హోమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆదివారం స్వాతి నక్షత్రం కావడంతో ఉదయం 7 నుంచి ఆలయ కల్యాణ మండపంలో హోమం నిర్వహించారు.

క్షతగాత్రులకు కొనసాగుతున్న చికిత్స

- ఆస్పత్రి నుంచి కాంట్రాక్ట్ కార్మికుని డిశ్చార్జ్
- విభాగంలో ఉత్పత్తి పునరుద్ధరణ

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-2 విభాగ ప్రమాద క్షతగాత్రులకు నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిసింది. స్టీల్‌ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన పేలుడు సంఘటనలో పది మంది గాయపడిన విషయం తెలిసిందే. వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. గాయపడిన పది మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పినప్పటికీ వారు కూడా కోలుకుంటున్నారని సమాచారం. ఇదిలా ఉండగా సంఘటన స్థలాన్ని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారని విభాగం ఉద్యోగులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో చర్చించారు. ప్రమాదంలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుడు అప్పలరాజును ఆస్పత్రి నుంచి ఆదివారం డిశ్చార్జ్ అయ్యాడు. కాగా విభాగంలో ఉత్పత్తిని ఆదివారం యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారు.

సత్యసాయి మార్గం అనుసరణీయం

సీతంపేట: కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆదివారం సాయంత్రం అక్కయ్యపాలెంలోని విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థల శ్రీసాయి సౌధ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవ చేయడంలో భగవాన్ సత్యసాయి బాబా సూచించిన మార్గాన్ని అనుసరించాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న నానుడిని ఆచరణలో పెట్టి ఆయన జీవితాంతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి భక్తుడు సేవ చేసే మార్గంలో పయనించేటట్టు చేశారన్నారు. గ్రామాల అభ్యున్నతి కోసం అనేక దశాబ్దాలుగా కేవలం చర్చలు జరిగినప్పటికీ సత్యసాయి బాబా తను జన్మించిన పుట్టపర్తి కుగ్రామంలోనే ఉండి అక్కడే పెరిగి ఆ చిన్న గ్రామాన్ని ఒక టైటానిక్ గ్లోబల్ విలేజ్‌గా మార్చారన్నారు. బాబా దివ్య సంకల్పం మేరకు విద్య, వైద్యం, తాగునీరు చాలా ప్రభావితంగా అమలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడేపల్లి పతంజలి రచించిన శ్రీముత్తుస్వామి దీక్షితార్ కృతి సర్వస్వం అనే పుస్తకాన్ని విజయేంద్ర సరస్వతి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, శంకరమఠం అధ్యక్షుడు డాక్టర్ టి.రవిరాజు, ఆధ్యాత్మిక వేత్త వి.ఎస్.ఆర్.మూర్తి పాల్గొన్నారు.

తీరంలో మరింత భద్రత



విశాఖ బీచ్‌లో టూరిస్ట్ పోలీస్‌స్టేషన్



ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్న ద్విచక్రవాహనాలు, మినీ ట్రాక్టర్లు

అందుబాటులోకి 10 బైక్‌లు, రెండు బీచ్ పెట్రోలింగ్ ట్రాక్టర్లు

బీచ్‌రోడ్డు: విశాఖ సాగరతీరంలో పర్యటనకు వచ్చే సందర్శకులకు నగర పోలీసులు మరింత భద్రతనిచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే బీచ్‌రోడ్డులో దిశ టీంలు నిరంతరం పహారా కాస్తున్నాయి. బీచ్ అవుట్ పోస్టులు ఉన్నాయి. వాటికి అదనంగా టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. దీంతో పాటు నిరంతరం తీరంలో గస్తీ కాసేందుకు 10 ద్విచక్ర వాహనాలు, ఇసుకలో పెట్రోలింగ్ చేసేందుకు రెండు మినీ ట్రాక్టర్లను సిద్ధం చేశారు. ఈ మేరకు ఆదివారం బీచ్‌లో విజయవంతంగా ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వర్చువల్‌గా వీటిని ప్రారంభించనున్నారు.

జ్యోతికి రజతం



రజత పతకం అందుకున్న జ్యోతి

విశాఖ స్పోర్ట్స్: ఆసియా ఇండోర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ జ్యోతి రజత పతకాన్ని సాధించింది. కజకిస్తాన్‌లో జరుగుతున్న పదో ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్ మీట్‌లో విశాఖకు చెందిన జ్యోతి ఎర్రాజీ వుమెన్ 60 మీటర్ల పరుగును 8.13 సెకన్లలో పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచింది. జపాన్‌కు చెందిన మసూమి అవొకి 8.01 సెకన్లలో పూర్తిచేసి స్వర్ణాన్ని అందుకుంది.

గోరుముద్ద మరిన్ని పోషకాలతో..

- వారంలో మూడు రోజులపాటు రాగిమాల్ట్
- మార్చి రెండో తేదీ నుంచి అమలు
- పిల్లల్లో కాల్షియం, ఐరన్ పెరుగుదలకు దోహదం



టీచర్ల పర్యవేక్షణలో పక్కాగా అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకం

సాక్షి, అనకాపల్లి: జగనన్న గోరుముద్దలో మరో పౌష్టికాహారం చేరింది. పిల్లల్లో కాల్షియం, ఐరన్ లోపాలు లేకుండా రాగి జావను అందించనున్నారు. మార్చి 2వ తేదీ నుంచి మధ్యాహ్న భోజనంలో దీనిని చేరుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతోపాటు విద్యార్థుల్లో సామర్థ్యం మెరుగుపరిచి, డ్రాపౌట్స్‌ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తోంది. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా జిల్లాలోని 1448 ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 1,24,126 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. గత నెల నుంచి టమోటా చట్నీతో లెమన్ రైస్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు వచ్చాక జిల్లాలో 432 మంది ఆయాలను నియమించారు. వంట నిర్వాహకులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని వెయ్యి రూపాయల నుంచి రూ. 3 వేలుకు పెంచారు. పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారం పెడుతున్నారు.

మెనూ ఇలా...

- సోమవారం : పొంగల్, ఉడికించిన గుడ్డు/పలావ్‌తో ఎగ్ కర్రీ, వేరుశనగ చక్కీ
- మంగళవారం: దొండకాయ చట్నీతో చింతపండు పులిహోర, ఉడికించిన గుడ్డు
- బుధవారం: కూరగాయల అన్నం, బంగాళ దుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చక్కీ
- గురువారం: సాంబార్ బాత్ లేదా టమాటా చట్నీతో లెమన్ రైస్, ఉడికించిన గుడ్డు
- శుక్రవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గడ్డు, వేరుశనగ చక్కీ
- శనివారం: ఆకుకూర అన్నం, పప్పు చారు



ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులపై దృష్టి సారించగలరు. అందుకనే ప్రభుత్వం 'జగనన్న గోరుముద్ద' పథకం అమలుకు తగిన నిధులు కేటాయిస్తోంది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పటిష్టంగా అమలయ్యేలా పర్యవేక్షణ పెంచాం. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారిలో మనోవిజ్ఞాన శక్తి పెరుగుతుంది.

– లక్ష్మణరావు, డిప్యూటీ డీఈవో

రాగిమాల్ట్ ఎంతో మంచిది



మధ్యాహ్న భోజన పథకం అమలును ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తారు. హెచ్ఎం ప్రతి రోజూ ముగ్గురు ఉపాధ్యాయులకు ఈ బాధ్యతలు అప్పగిస్తారు. పిల్లలంతా భోజనాలు చేసి, తిరిగి తరగతి గదులకు వెళ్లేంత వరకు దగ్గరుండి పరిశీలిస్తాం. ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకుంటాం. రాగిమాల్ట్ అందించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు.

– గోపీనాథ్, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

హ్యాపీ జర్నీ



- అనకాపల్లి, యలమంచిలి రైల్వే స్టేషన్లకు మహర్దశ
- 'అమృత్ భారత్ స్టేషన్' పథకానికి ఎంపిక
- 53 రకాల ప్రాథమిక సౌకర్యాలు, వసతుల కల్పనకు మాస్టర్‌ప్లాన్

అనకాపల్లి టౌన్/యలమంచిలి: జిల్లాలో రెండు ప్రధాన రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారనున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో అనకాపల్లి, యలమంచిలి స్టేషన్లకు చోటు దక్కింది. తాజాగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా ఎంపిక చేసిన స్టేషన్లలో 53 రకాలైన ప్రాథమిక, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. ఆ స్టేషన్ల భౌగోళిక పరిస్థితిని బట్టి మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనున్నారు. తర్వాత ఏఏ రకాల వసతులు అవసరమో గుర్తించి.. ఒక్కొక్కటిగా కల్పించనున్నారు.

పథకం ఉద్దేశమిదీ..

- ఎంపికైన స్టేషన్‌లో ఆధునిక రీతిలో భవనాలు, పార్కింగ్ షెడ్ల నిర్మాణం
- ప్రస్తుతం ప్లాట్‌ఫాంలో ఉన్న పొడవు(600)ను 760 నుంచి 840 మీటర్ల వరకు పెంచడం
- స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత కోసం సులభమైన నిర్వాహణ కోసం బ్యాలస్ట్‌లెస్ ట్రాక్ ఏర్పాటు
- ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎన్ఎస్‌జీ 1-4, ఎస్‌జీ 1-2 కేటగిరీలుగా విభజించి ఎస్కలేటర్లు ఏర్పాటు
- దివ్యాంగుల సౌకర్యం కోసం ప్రత్యేక వీల్‌చైర్ల మార్గాల నిర్మాణం
- వసతి గృహాలు, వాటికి అనుబంధంగా కేఫటేరియా ఏర్పాటు
- స్థానిక ఉత్పత్తుల విక్రయాలకు స్టాళ్ల ఏర్పాటు
- స్టేషన్ మొదటి అంతస్తులో ప్రత్యేకంగా రూఫ్ ప్లాజా
- ప్రత్యేక సమావేశ మందిరాలు
- స్టేషన్‌కు రెండువైపులా అప్రోచ్ రోడ్లు, పాదచారులకు ప్రత్యేక దారి
- ల్యాండ్ స్కేపింగ్, అధునాతన విద్యుద్దీపాల వెలుగులు
- వేగవంతమైన వైఫై కోసం 5జీ టవర్ల ఏర్పాటు

వీటితోపాటు మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులో తెచ్చేందుకు ఈ పథకం అమల్లోకి తీసుకొస్తున్నారు. అనకాపల్లి, యలమంచిలి స్టేషన్లలో రోజురోజుకూ ప్రయాణికుల రద్దీ పెరుగుతోంది. సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉన్నాయని ప్రజా సంఘాలు, ప్రయాణికులు గగ్గోలు పెడుతూ.. నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో అమృత్ భారత్ స్టేషన్ పథకానికి ఎంపిక చేయడంతో.. ఈ ప్రాంతవాసుల్లో ఆశలు చిగురించాయి.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్



యలమంచిలిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టైలర్లు

టైలర్ల సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

యలమంచిలి: సంక్షేమ పథకాలు రారాజు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని ఉత్తరాంధ్ర టైలర్స్ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు అతికిని శెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం యలమంచిలి పట్టణంలో మండల టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ సమావేశం జరిగింది. మండల టైలర్స్ సంఘం అధ్యక్షుడు వియ్యపు సత్తిబాబు ఆధ్వక్షతన జరిగిన ఈ సమావేశంలో టైలర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై, సంఘం విధి విధానాలపై చర్చించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞత తెలుపుతూ ఆయన చిత్రపటానికి టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర టైలర్స్ ఐక్యవేదిక వ్యవస్థాపకుడు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో టైలర్ల కష్టాలను స్వయంగా చూసి అధికారంలోకి రాగానే సీఎం జగన్ జగనన్న చేదోడు ద్వారా రూ.10 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. దర్జీ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రతి పేద దర్జీకి ఇది ఒక ఆసరాగా ఉపయోగపడుతోందన్నారు. రెడిమేడ్ వస్త్రాలకు గిరాకీ పెరుగుతున్న తరుణంలో టైలరింగ్ వృత్తిని కొనసాగించాలనే భావన ప్రతి ఒక్కరిలో వస్తోందన్నారు. టైలరింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. టైలర్ల సంఘం యలమంచిలి మండలాధ్యక్షుడు సత్తిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దర్జీలను పట్టించుకోలేదని, టైలరింగ్ వృత్తిని కొనసాగించలేక కుటుంబ పోషణ గడవక వివిధ పరిశ్రమల్లో ఉపాధికి వెళ్లేవారని వాపోయారు. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడుతోపాటు ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. ఈ నెల 28 టైలర్స్ డే సందర్భంగా యలమంచిలి పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్టు, దర్జీలందరూ విజయవంతం చేయాలని కోరారు. మళ్ల శ్రీనివాస్, పిళ్లా శివ, డి.సూరిబాబు, శెట్టి శ్రీను, రైవాడ శంకరరావు, వద్దిపర్తి సత్తిబాబు, వేగి విజయ, గిడుతూరి అప్పారావు, గొట్టేడ గణపతి, కట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

కష్టపడితే అనుకున్నది సాధ్యం



సీనియర్స్ రన్నరప్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల



జూనియర్స్ విజేత సాయిగణపతి పాలిటెక్నిక్



జూనియర్స్ రన్నరప్ శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల

- విశాఖ కలెక్టర్ మల్లికార్జున
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంవీజీఆర్, ఎస్జీపీ జట్ల అర్హత
- ముగిసిన 'సాక్షి ప్రీమియర్ లీగ్ ప్రాంతీయ పోటీలు

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

SPL
SAKSHI PREMIER LEAGUE

విశాఖ స్పోర్ట్స్: బాధ్యతగా కష్టపడితే అనుకున్నది సాధించవచ్చని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. 'సాక్షి'ప్రీమియర్ లీగ్ ప్రాంతీయ పోటీల ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. పని మీద చిత్తశుద్ధితో దృష్టి సారిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. క్రికెటర్ భరత్ జిల్లా స్థాయి నుంచి నేడు భారత జట్టుకు ఆడే స్థాయికి ఎదిగాడని ఉదహరించారు. కాగా.. 'సాక్షి'ప్రీమియర్ లీగ్(ఎస్పీఎల్) క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలకు సీనియర్స్ విభాగం నుంచి ఎంవీజీఆర్ కళాశాల(విజయనగరం)జట్టు, జూనియర్స్ విభాగం నుంచి సాయిగణపతి పాలిటెక్నిక్ జట్టు అర్హత సాధించాయి. ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో ఆదివారం జరిగిన ప్రాంతీయ స్థాయి పోటీల ఫైనల్‌లో ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టుపై తొమ్మిది వికెట్ల తేడాతో ఎంవీజీఆర్ కళాశాల(విజయనగరం) జట్టు, సాయిగణపతి పాలిటెక్నిక్(గిడిజాల) జట్టు 16 పరుగుల తేడాతో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల(పెద్దాపురం) జట్టుపై విజయం సాధించాయి.

'సాక్షి'మీడియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, విశాఖ ఉమ్మడి జిల్లాల విజేతలుగా నిలిచిన సీనియర్స్, జూనియర్స్ జట్లు పోటీపడ్డాయి. ముగింపు కార్యక్రమంలో 'సాక్షి' బ్యూరో చీఫ్ కె.జి. రాఘవేంద్రరెడ్డి, యాడ్స్ డీజీఎం శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ చంద్రరావు, 'సాక్షి'టీవీ సీనియర్ కరస్పాండెంట్ రామచంద్రరావు పాల్గొన్నారు. ప్రాంతీయ పోటీల్లో విజేతలకు కలెక్టర్ ట్రోఫీలు, సర్టిఫికెట్లు బహూకరించారు.

బౌలర్లు బెంబేలెత్తించారు : సీనియర్స్ విభాగంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడిన ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 10 ఓవర్లకు మరో రెండు బంతులుండగానే 59 పరుగులకు ఆలౌటైంది. జయంత్ మూడు, కల్యాణ్ రెండు, సురేష్ ఒక వికెట్ తీసి బ్యాటర్లను బెంబేలెత్తించారు. ప్రతిగా ఎంవీజీఆర్ కళాశాల జట్టు(విజయనగరం) ఒకే వికెట్ కోల్పోయి 7.1 ఓవర్లలోనే విజయలక్ష్యాన్నందుకుంది. కిరీటీ 24 పరుగులు చేశాడు. యశ్వంత్ ఒక వికెట్ తీయగలిగాడు.



కలెక్టర్ నుంచి ట్రోఫీ స్వీకరిస్తున్న సీనియర్స్ విజేత ఎంవీజీఆర్ కళాశాల

కష్టపడ్డారు

జూనియర్స్ విభాగంలో టాస్ గెలిచిన శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల జట్టు లక్ష్య ఛేదనకే మొగ్గు చూపింది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన సాయిగణపతి పాలిటెక్నిక్ జట్టు 10 ఓవర్లకు ఎనిమిది వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. నూకేష్ 29, కుమార్ 22 పరుగులు చేశారు. యశస్వి, చారి రెండేసి వికెట్లు తీశారు. ప్రతిగా శ్రీ ప్రకాష్ జట్టు మూడే వికెట్లు కోల్పోయినా.. 68 పరుగులే చేసింది. చరణ్ సాయి 35 పరుగులతో రాణించాడు.

కలకాలం నిలిచే కథలు రావాలి



మాట్లాడుతున్న సాహితీవేత్త వాసిరెడ్డి నవీన్

సీతంపేట: రాయాలన్న తపన, తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఉండాలే గాని ప్రతి జీవితంలో అంతులేని కథలు ఎన్నో ఉంటాయని ప్రముఖ రచయిత, కథా సాహితి సంపాదకుడు వాసిరెడ్డి నవీన్ అన్నారు. కా.రా. కథా నిలయం 26వ వార్షికోత్సవ సభ ఆదివారం మధ్యాహ్నం విశాఖ పౌరగ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన కథా సాహితి ప్రయాణం, కథ పరిణామం అనే అంశంపై ప్రసంగించారు. యువ రచయితలు కేవలం వాళ్ల మానసిక సంఘర్షణలపైనే కథలు రాయడంపై దృష్టిపెడుతున్నారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన అంశాలపై ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. కాళీపట్నం రామారావు 60 ఏళ్ల క్రితం రాసిన యజ్ఞం కథ గురించి ఇంకా మాట్లాడుకుంటున్నామంటే దాని గొప్పతనం గురించి ఆలోచించాలన్నారు. ఉత్తమ కథలను క్రమం తప్పకుండా 32 ఏళ్లుగా ప్రచురిస్తూ చరిత్ర సృష్టిస్తున్నామన్నారు. బాలసాహిత్యంపై రచయిత బమ్మిడి జగదీశ్వరరావు ప్రసంగించారు. పిల్లల ఊహా ప్రపంచాన్ని చిదిమేసే పనిని చదువు పేరుతో జరగడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ బాలల సినిమాలను పరిచయం చేస్తూ కథా రచయిత శివలక్ష్మి రచించిన 'చిగురంత ఆశ', ఉత్తమ అంతర్జాతీయ సినిమాలపై సమీక్షా సంపుటి 'రియలిస్టిక్ సినిమా'లను రచయిత జయసూర్య ఆవిష్కరించారు. కథా నిలయం కార్యదర్శి దాసరి రామచంద్రరావు మాట్లాడుతూ శ్రీకాకుళంలో ప్రముఖ రచయిత కాళీపట్నం రామారావు సారథ్యంలో స్థాపించిన కథా నిలయంలో 97వేల కథల పుస్తకాలు లభ్యమవుతున్నాయని తెలిపారు.

ప్రేక్షకులను మెప్పించే పాత్రల్లో నటిస్తా

మోదకొండమ్మ అమ్మవారి పాత్రలో కన్నడ హీరోయిన్ ప్రేమ



హీరోయిన్ ప్రేమ

మాడుగుల రూరల్: ప్రేక్షకుల మదిలో ఎప్పటికి గుర్తుండిపోయే పాత్రలకే అధిక ప్రాధాన్యమిస్తున్నామని, దర్శక, నిర్మాతలు చెప్పిన కథ తమ పాత్రకు నచ్చే విధంగా ఉంటే కాల్ సీట్స్ ఇస్తానని కన్నడ హీరోయిన్ ప్రేమ అన్నారు. ఆదివారం ఆమె మాడుగులలో జై మోదకొండమ్మ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు వందకు పైగా తెలుగు, తమిళ, కన్నడ, వంటి చిత్రాల్లో నటించాను. 1995లో తన మాతృభాష కన్నడ చిత్రం సవ్యసాచి సినిమా ద్వారా వెండి తెరకు పరిచయమయ్యాను. ప్రస్తుతం కన్నడ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తున్నాను. తెలుగు భాషలో ధర్మచక్రం, కోరుకున్న ప్రియుడు, జగదేకవీరుడు, మా ఆవిడ కలెక్టర్, దేవి, వంటి సినిమాలు తనకెంతో గుర్తింపును తెచ్చాయి. తాను ఎక్కువగా అమ్మవారి పాత్రలే పోషిస్తున్నాను. జై మోదకొండమ్మ అమ్మవారి చరిత్ర తెలుసుకుని తానెంతో పరవశించిపోయాను. ఈ ప్రాంతం ఎంతగానో ఆకట్టుకుంది. గతంలో కంటే ప్రస్తుతం సినిమాల్లో హీరోయిన్లకు ఎక్కువ ప్రాధాన్యత కలిగిన పాత్రలు కల్పించాలి. అప్పుడే తమ పాత్రలో రాణించగలుగుతారు అని ప్రేమ అన్నారు.



చిన్నారుల నోట్లో పసరు వేస్తున్న అమ్మవారి పాత్రలో హీరోయిన్ ప్రేమ

మాడుగులలో జై మోదకొండమ్మ చిత్రీకరణ...

మాడుగుల ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, టేకు తోటలో పోలాకి శివ దర్శకత్వంలో జై మోదకొండమ్మ సినిమా చివరి షెడ్యూల్ సన్నివేశాలు నాలుగు రోజులుగా చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రీకరణలో భాగంగా ఆదివారం మోదకొండమ్మ అమ్మవారి పాత్రలో హీరోయిన్ ప్రేమతోపాటు భక్తులపై పలు సన్నివేశాలు తీశారు. నిర్మాతలుగా హిమాలయ క్వాలిటీ స్వీట్స్ అధినేత యర్రంశెట్టి కిశోర్, జంధ్యాల గంగాధర్‌శర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా శివాజీరాజు, కెమెరామెన్‌గా పార్థ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాలో శివకృష్ణ, సత్యప్రకాశ్, బహుబలి ప్రభాకర్, జబర్దస్త్ గణపతితోపాటు పలువురు నటులు నటిస్తున్నారు. మే నెలలో ఈ చిత్రం విడుదల కానుందని నిర్మాత యర్రంశెట్టి కిశోర్ తెలిపారు.

2002 కిలోల గంజాయి స్వాధీనం

- ముగ్గురి అరెస్టు

అరకులోయ రూరల్: ఒడిశా రాష్ట్రం నుంచి అరకులోయ మీదుగా రెండు కార్లలో తరలిస్తున్న 2002 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఐ సంతోష్ తెలిపారు. ముందస్తు సమాచారంతో స్థానిక ఎన్టీఆర్ మైదానంలో చెక్ పోస్టు వద్ద ఆదివారం మాటువేసి గంజాయిని పట్టుకున్నట్టు చెప్పారు. దీని విలువ రూ.4.04 లక్షలు ఉంటుందని చెప్పారు. పట్టుబడినవారిలో రాహుల్‌సింగ్, నరేంద్ర, అనంత్రో ఉన్నారని తెలిపారు. వీరిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్‌సింగ్ ఓ ప్రైవేట్ ఏజెన్సీలో బౌన్సర్‌గా, నరేంద్ర ఆర్‌పీఎఫ్ పోలీసుగా పనిచేస్తున్నట్టు చెప్పారు. ఒడిశా రాష్ట్రం పాడువ ప్రాంతం కంత్వ గ్రామానికి చెందిన అనంత్రో ఏ పనీ చేయడం లేదని తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని, కేసు నమోదు చేసి, వారి కోసం గాలిస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ వెటర్నరీ, ఫిషరీ, పౌల్ట్రీ, డైరీ, గోల్డ్ అప్రైజర్, ఆయుర్వేద, ఆక్యుపంక్చర్, ఫైర్ & సేఫ్టీ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్ : 99639 76632, www.bssve.in [V- 1743]

DISTANCE EDUCATION

■ One Sitting : BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Dip, B.Tech, M.Tech, DMLT, X-RAY, ECG, Cordiology, Vetumery Operation Theater 100% Job. Ph : 91339 89995 [V- 775043]

Real Estate

LEASE / WANTED

■ ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలములో 40,000 చ॥ అడుగుల బిల్డింగ్ గాజువాక మరియు కూర్మన్నపాలెం పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు. 91210 01779 [V-10159]

PLOT FOR SALE

■ ఆనందపురం జంక్షన్‌కి దగ్గర్లో 2000 చ॥గజం స్థలం E/F 30feet రోడ్డుకు ఆనుకొని అమ్మకమునకు కలదు. గజం : 9000/- క్లియర్. టైటిల్ నో మీడియేటర్. ఫోన్ : 95422 17999 [V- 10180]

■ 199,999/-లకే 100 గజాల స్థలం ఊరుకి ఆనుకొని బస్ ఫెసిలిటీ కలదు. చ॥గ॥ 4000/-లకే కొత్తవలసకు దగ్గరలో ప్లాట్స్ కలవు. ఫోన్ : 90593 34789 [V- 2413]

■ కె.కోటపాడు దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకొనేందుకు వీలుగా 30" అ॥ల రోడ్ & ల్యాండ్ కన్వర్షన్‌తో ఇంటి స్థలం 2,00,000/-లకే మాత్రమే. ఫోన్ : 81797 35533 [V- 2412]

■ భూమాత నూతన వెంచర్స్ తగరపువలస, భోగాపురం, పైడిభీమవరం దగ్గర ప్లాట్లు అందుబాటుధరలో కలవు. ఫ్రీ సైటు విజిట్ కొరకు సంప్ర : M.K. రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భూమాత గ్రూప్. ఫోన్ : 99852 09038 [V- 1766]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

Services

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747 [G-971]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4060]

MARRIAGE SERVICE

■ హిందువులలో అన్ని కులముల వారికి మొదట మరియు ద్వితీయ వివాహములు చూడబడును. స్వయంగా మేమే వచ్చి వధువు లేదా వరుడు యొక్క వివరములు తీసుకుంటాము. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్: 89776 36485 [V- 10166]

SEPTIC TANK CLEAN

■ లోవ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా క్లీన్ & పైప్ జామ్స్ క్లీన్ చేయబడును. ఫోన్: 99122 86863, 82474 48219. [V-1745]

Wanted

■ రామాటాకీస్ ఏరియా ఆఫీస్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ - 5 కావలెను. జీతం : 12వేలు - 15 వేలు బైక్ ఉన్నవారికి ప్రాధాన్యత. ఫోన్ : 81253 60910 [V- 776991]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781802]

■ కంప్యూటర్ బిల్లింగ్ కొరకు క్యాషియర్స్ (M/F) కావలెను. జీతం : 10వేలు + ఇన్సెంటివ్స్ + 4 రోజులు = 12000/-. పవన్ షోరూం, ద్వారకానగర్, విశాఖ-16. ఫోన్: 94408 02452, 93488 02456 [V-730]

■ లేడీస్ టైలర్ కావలెను : విశాఖ NAD నందు నూతనంగా ప్రారంభిస్తున్న మా లేడీస్ బట్టల షాపు నందు సొంత మిషను కలిగిన వారు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఫోన్: 70133 13086 [V-775042]

■ దొండపర్తి ఏరియాలో షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం॥, Age : 40 సం॥, జీతం : 10,500/-, + P.F., ESI, సదుపాయం. చదువు: 10th. ఫోన్: 97052 64999, 85007 95147 [V-11476]

■ Wanted Grinders to work at Bhel BHPV, Visakhapatnam on Contract basic. Ph : 88859 19141, 63052 24155, 90302 23864 [V-775045]

■ Wanted Sales Person, Store Manager Whole Sale Shop, Poorna Market. Ph : 99669 66099, 77604 29989 [V- 10165]

■ Wanted Marketing Executive Exp. 5 Years & Office Boys, Driver Exp. 7 Years Receptionist cum Accountant Office : Near Jagadamba. Ph : 90323 25999 [V- 10123]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227 [G-779894]

■ ప్రముఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో పని చేయుటకు కార్గోలోడర్స్, హౌస్‌కీపింగ్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను.జీతం: 22000 ఆ పైన,రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 8886186894 [H-778963]

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888. [H-786834]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

మన్యంలో మళ్లీ చలిగాలులు



రాజవొమ్మంగిలో దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమైన గిరిజనం

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో పొగమంచుతో పాటు చలిగాలులు మళ్లీ వీస్తున్నాయి.ఆదివారం చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం కన్నా ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఆదివారం 11.5 డిగ్రీలు నమోదైంది.అరకులోయలో 13.4డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరులో 14 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు తెలిపారు. పాడేరులో ఉదయం పొగమంచు కురిసినప్పటికీ ఎనిమిది గంటలకే సూర్యోదయం అయ్యింది. చింతపల్లి, అరకులోయలో మాత్రం ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు కురిసింది. రాత్రివేళల్లో చలితీవ్రత నెలకొంది.

రాజవొమ్మంగి: మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఉదయం 8 గంటల దాటినా మంచు తెరలు వీడలేదు. వేసవి సమీపిస్తున్నా మంచు ప్రభావం తగ్గలేదు. కష్టజీవులు మాత్రం ఇవేవీ లెక్కచేయక తమ దైనందిన కార్యమాల్లో నిమగ్నమయారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా దొరపిల్ల



దొరపిల్లను అభినందిస్తున్న ఎమ్మెల్సీ మాధవ్

బుచ్చెయ్యపేట: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన శిరిగిరిశెట్టి చిన వెంకయ్యదొర (దొరపిల్ల) ఎన్నికయ్యారు. ఆదివారం మేజర్ పంచాయతీ వడ్డాదిలో నియోజకవర్గ బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దొరపిల్లను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పి.వి.ఎన్ మాధవ్‌ను రెండో సారి ఎమ్మెల్సీగా గెలిపించాలని నాలుగు మండలాల నాయకులు తీర్మానం చేశారు. నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రామరాజు, దూది రాజేష్, సీతా నాగరాజు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

'చీకటి పువ్వు' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్త వివినమూర్తి

సీతంపేట (విశాఖ ఉత్తర): మహిళా చేతన కార్యకర్త కత్తి పద్మ రచించిన కథల సంపుటి 'చీకటి పువ్వు' పుస్తకాన్ని ప్రముఖ సాహితీ విమర్శకుడు వివినమూర్తి ఆదివారం పౌర గ్రంథాలయంలో ఆవిష్కరించారు. సాహితీ విమర్శకుడు జి.ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ కత్తి పద్మ నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవనంలో ఉన్నారని, అందుచేతనే ఆమె కథల విస్తృతి చాలా విశాలమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మహిళల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న పద్మ.. బాధితుల జీవితాలను దర్శించే పద్ధతి విలక్షణమైనది కనుకనే ఆ వైవిధ్యం కథల్లో ప్రతిబింబించాయన్నారు. కథలు చదువుతుంటే ఆ పాత్రలపై సహానుభూతి పాఠకుల్లో కలుగుతుందన్నారు. రచయిత్రి, న్యాయవాది జహారా మాట్లాడుతూ సాహిత్యం బాధితుల బాధ, దుఃఖాలను ప్రతిబింబించకపోతే పాఠకులను హత్తుకోదన్నారు.

ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు వి.సంధ్య మాట్లాడుతూ పద్మ కథల్లో పాత్రలు సజీవమైనవని పేర్కొన్నారు. చీకటి పువ్వు కథల ఆడియోను కథా రచయిత బమ్మిడి జగదీశ్వరరావు ఆవిష్కరించారు. రచయిత కత్తి పద్మ మాట్లాడుతూ తన కథలు ఉత్తరాంధ్ర మహిళల బాధలను ప్రతిబింబిస్తాయన్నారు. తన కథల్లోని పాత్రలు విషాధాల వలయాల్లో చిక్కుకుని కూడా తమ జీవితాలను నిలబెట్టుకోవడానికి, పరిష్కారాలు సాధించుకోవడానికి ప్రయత్నిస్తాయని తెలిపారు. చీకటి పువ్వు కథా సంకలనాన్ని మిత్ర సాహితి ప్రచురించింది. కార్యక్రమానికి మిత్ర సాహితి సభ్యుడు విశాఖ వర్మ అధ్యక్షత వహించారు.

ఆపరేషన్ స్వేచ్ఛతో బాలలకు విముక్తి

అల్లిపురం (విశాఖ దక్షిణం): 'వెట్టి చాకిరీ పని విధానం, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పరిరక్షిద్దాం' అనే నినాదంతో 'ఆపరేషన్ స్వేచ్ఛ' స్పెషల్ డ్రైవ్ ఈనెల 15 వరకు జరుగుతుందని నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా 20 మంది బాలబాలికలను కాపాడినట్లు పేర్కొన్నారు. ఇందులో 18 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారన్నారు.

వీరిలో 12 మందిని వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించినట్లు తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఎనిమిది మందిని అప్పగించామన్నారు.

కేజీహెచ్‌కు న్యూ లుక్

- నాడు–నేడు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నిధులతో హంగులు
- అత్యాధునికంగా ఏఎంసీయూ–2
- 20 పడకల ఏర్పాటు
- కేజీహెచ్ అభివృద్ధిపై కలెక్టర్ మల్లికార్జున ప్రత్యేక దృష్టి



అత్యాధునికంగా రాజేంద్ర ప్రసాద్ వార్డులో ఏఎంసీయూ-2 యూనిట్



భావననగర్ వార్డు ముందు నూతనంగా నిర్మించిన రూఫింగ్

మహారాణిపేట (విశాఖ దక్షిణ): పేదల ఆస్పత్రిగా పేరొందిన కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన సౌకర్యాలతో కూడిన వైద్యం అందుతోంది. నాడు–నేడు, ఆస్పత్రి అభివృద్ధి నిధులతో కార్పొరేట్ స్థాయిలో కేజీహెచ్‌ను ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. రోగులకు అవసరమైన పడకలు, తాగునీరు, మరుగుదొడ్లు, బెడ్‌షీట్స్, మందులు ఎప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు. అత్యాధునిక వైద్య పరికరాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. దీనితోడు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కేజీహెచ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఒక్కొక్క వార్డును అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. వార్డుల్లో రోగులకు, వారి సహాయకులకు సదుపాయాలు కల్పిస్తున్నారు. తాజాగా రాజేంద్రప్రసాద్ వార్డు ఏఎంసీయూ–2 విభాగం కార్పొరేట్ లుక్‌ను సంతరించుకుంది.

ఇటీవల కలెక్టర్ మల్లికార్జున కేజీహెచ్‌ను సందర్శించారు. ఒకే మంచంపై ఇద్దరు రోగులను చూసి కలెక్టర్ చలించిపోయారు. రోగుల ఇబ్బందులను స్వయంగా చూసిన ఆయన స్పందించారు. రాజేంద్రప్రసాద్ వార్డును తీర్చిదిద్దేందుకు సహకరించాలని నాటి జనరల్ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ వైజీ సుందరరాజు కలెక్టర్‌ను కోరారు.

దీనికి స్పందించిన కలెక్టర్ రాజేంద్ర ప్రసాద్ వార్డులో ఎక్యూరేట్ మెడికల్ కేర్ యూనిట్–2 (ఎఎంసీయూ–2) నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆధునీకరణ కోసం రూ.32 లక్షలు మంజూరు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్పీ వార్డులో రూ.32 లక్షలతో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డీపీ నాయుడు ఆధ్వర్యంలో డీఈ మన్మథరావు వార్డులో మెరుగైన సదుపాయాలు కల్పించారు.



ఆధునికీకరించిన వార్డులో పేషెంట్‌కు చికిత్స అందిస్తున్న నర్సు

పూర్తి ఎయిర్ కండిషన్, మరుగుదొడ్లు, విద్యుత్ పనులు, ఫాల్ సీలింగ్, ఫ్లోరింగ్, నర్సు కౌంటర్లు, ఇతర సదుపాయాలు కల్పించారు. మొత్తం 42 రోజుల్లో డీఈఈ మన్మథరావు ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు పూర్తవడంతో ఈ నెల 4న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు.

తప్పిన ఇబ్బందులు

పేద రోగుల కోసం రాజేంద్ర ప్రసాద్ వార్డులో తాజాగా నిర్మించి ఎక్యూరేట్ మెడికల్ కేర్ యూనిట్ (ఎఎంసీయూ–2) విభాగం కార్పొరేట్ స్థాయిలో నిర్మించారు. రాజేంద్ర ప్రసాద్ వార్డులో ఎక్యూరేట్ మెడికల్ కేర్ యూనిట్–1(ఎఎంసీయూ)లో రోగులతో రద్దీగా ఉంటుంది. మొన్నటి వరకు ఒకే మంచంపై ఇద్దరు రోగులకు చికిత్స అందించేవారు..ఇప్పుడా పరిస్థితి లేదు. ఎఎంసీయూ–2లో 20 పడకలు ఏర్పాటు చేశారు.

రూఫింగ్ నిర్మాణం

అలాగే భావనగర్ వార్డు ముందు రూఫింగ్ నిర్మించారు. రోగులను తీసుకొచ్చే సహాయకులు ఇబ్బందులు పడకుండా భావనగర్ వార్డు నుంచి రేడియాలజీ వార్డుకు రూఫింగ్ నిర్మించారు.

క్లుప్తంగా

అర్చకుల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి



శిక్షణ పొందిన అర్చకునికి సర్టిఫికెట్ అందిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : అర్చకుల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. పెదముషిడివాడ శారదాపీఠంలో శ్రీ భాగవతుల చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న అర్చకులకు ఆదివారం ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైష్ణవులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక అసోసియేషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైష్ణవ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ శైలజామూర్తి, సభ్యులు దాడి ఈశ్వరరావు, సూరిశెట్టి శివాజీ, పార్టీ నేతలు రేబాక ఇంద్రకుమార్, కర్రి వెంకటరావు పాల్గొన్నారు.

18న శివపార్వతుల కల్యాణం

అనకాపల్లిటౌన్ : మండలంలోని బట్లపూడి పంచాయతీ నాయుడుపేట గ్రామం సోహం ఆశ్రమంలో ఈ నెల 18న మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆశ్రమం వ్యవస్థాపకుడు రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణంలో పాల్గొనే దంపతులు ముందుగా ఆశ్రమంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

విధుల్లో చేరిన తహసీల్దార్ గంగాధరరావు

అనకాపల్లిటౌన్ : దీర్ఘకాలిక సెలవు తర్వాత అనకాపల్లి తహసీల్దార్‌గా గంగాధరరావు మళ్లీ విధుల్లో చేరారు. అనారోగ్యంతో చికిత్సపొందుతూ 16 రోజులుగా మెడికల్ లీవ్‌లో ఉన్న ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఇన్‌చార్జిగా డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీరామమూర్తి విధులు నిర్వర్తించారు.

ఆశీలు రద్దు చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ నేత వియ్యపు రాజు

అనకాపల్లి రూరల్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాలమ్మ ఆలయం వద్ద ఇష్టారాజ్యంగా చేస్తున్న ఆశీళ్ల వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు వియ్యపు రాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన భక్తులపై ఆశీళ్ల పేరుతో అధిక రుసుములు వసూలు చేయడం దారుణమన్నారు. ఆలయం వద్ద వంట చేసుకునే భక్తులకు వంట పాత్రలు ఇచ్చేందుకు రూ.500 వసూలు చేస్తున్నారని, వాహనాల పార్కింగ్, ఇతరత్రా సేవల కోసం అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై దేవస్థానం అధికారులు, స్థానిక నేతలు ఆలోచించి చొరవ తీసుకుని ఆశీల భారాన్ని భక్తులపై వేయకుండా చూడాలని కోరారు.

అనకాపల్లి సినిమాలు

పాప్‌కార్న్	- రాజా
వేద	-సత్యనారాయణ స్క్రీన్-1
అమిగోస్	-సత్యనారాయణ స్క్రీన్-2
18 పేజెస్	-షిర్డిసాయి
పఠాన్	-పర్తిసాయి
వీరసింహారెడ్డి	-వెంకటేశ్వర
చడ్డీగ్యాంగ్ (ఉదయం, మధ్యాహ్నం)	- శ్రీసత్య
వారసుడు (ఫస్ట్ షో, సెకండ్ షో)	- శ్రీసత్య
వాల్తేరు వీరయ్య	- రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 101 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-6 యూనిట్లు , బీ పాజిటివ్-50 యూనిట్లు, బీ నెగిటివ్-1 యూనిట్, ఓ పాజిటివ్-41 యూనిట్లు, ఓ నెగిటివ్-1 యూనిట్, ఏబీ పాజిటివ్ -2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఆదివారం 354 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న 298 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

'నంబర్'తో గేమ్స్ ఆడొద్దు

- నంబర్ ప్లేట్లు లేని వాహనాలతో రిస్క్
- స్పెషల్ డ్రైవ్‌లో దొరికితే చర్యలు-అధికారులు



నంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనం



బోర్డు ఉన్నా నంబర్ లేని వాహనం

అనకాపల్లిటౌన్ : ఇటీవల కాలంలో నంబర్ ప్లేట్లు లేని ద్విచక్రవాహనాల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. అసలు నంబర్ బోర్డు వేయించుకోవడానికి వీరికి సమయం లేదా? లేక నంబర్‌ప్లేట్ ఉంటే కేసులు రాస్తారనే భయమా? తెలియట్లేదు. అయితే ఇలాంటి వాహనాలు తారసపడినపుడు మాత్రం జనాల్లో కాస్త కలవరం మొదలవుతోంది.

తిప్పలు తప్పవు

నిబంధనల మేరకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు రోడ్డు మీదకు రాకూడదు. కొత్త వాహనాలైనా.. టీఆర్ నంబర్ తప్పనిసరి. అవేవీ లేకుండా రోడ్డుపైకి వస్తే నిబంధనల్ని ఉల్లంఘించినట్టే. అయినప్పటికీ కొందరు వాహన చోదకులు నంబర్ ప్లేట్లు లేకుండా యథేచ్ఛగా రోడ్లపై తమ వాహనాలతో రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అటువంటి వాహనదారుల కాస్త లబ్ధి పొందినట్టు అనిపించినా.. ఏదో ఒక సమయంలో భారీ తిప్పలు తప్పవని ఆర్టీవో అధికారులు హెచ్చరిస్తున్నారు. నంబర్ ప్లేట్‌తోపాటు వాహనదారుని చిరునామా, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పక వెంట ఉండాల్సిందేనని చెప్తున్నారు.

కేసులకు భయపడితే బీమా కోల్పోవాల్సిందే

ఇటీవల నియోజకవర్గంలో చిన్నపాటి నుంచి దారుణ ప్రమాదాలు ఏదో చోట జరుగుతూనే ఉన్నాయి. ప్రసార మాధ్యమాల ద్వారా వాటిని చూస్తున్నా.. కొందరిలో చలనం రాకపోవడం గమనార్హం. ఏదైనా జరగరాని ప్రమాదం సంభవిస్తే నంబర్‌బోర్డు లేని వాహనాలకు బీమా సౌకర్యం వర్తించదు. అలాంటి వాహనంతో ఎదుటి వ్యక్తిని గాయపర్చితే అది మరింత తీవ్రమైన కేసుగా మారుతుంది. ఒకవేళ తమ వాహనాన్నే వేరే వాహనం ఢీకొన్నా.. కేసు పెట్టేటపుడు ఇబ్బందులు తప్పవు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం

గత ఐదు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. నంబర్ బోర్డు లేకుండా తిరుగుతున్న వాహనాలపై నిఘా పెట్టాం. ఇప్పటికే 11 వాహనాలను స్వాధీనం చేసుకొని విచారిస్తున్నాం. ఎవరైనా నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలతో రోడ్డు మీదకు వస్తే నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవు.

– ఎం.మురళీకృష్ణ, రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్లు వీరే

అనకాపల్లిటౌన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, పార్టీని మరింత బలోపేతం చేయడానికి సోషల్ మీడియా విభాగాన్ని పటిష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తిప్పికొడుతూ పార్టీలో కీలకంగా వ్యవహరించేలా వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా విభాగం తరపున కన్వీనర్ల నియామకాన్ని పార్టీ అధిష్టానం చేపట్టింది. అనకాపల్లి నియోజకవర్గంలోని జీవీఎంసీ పరిధి వార్డులు, అనకాపల్లి, కశింకోట మండలాలకు కన్వీనర్లు, కో కన్వీనర్లను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. కన్వీనర్లుగా కాండ్రేగుల శ్యామ్‌కుమార్(80వ వార్డు), ఎస్.సతీష్‌రెడ్డి(82వ వార్డు), తంగెళ్ల రామకృష్ణ(83వ వార్డు), సేనాపతి వెంకటసాయికుమార్(84వ వార్డు), పల్లెల సంజీవదొర(అనకాపల్లి), భీముని తాతారావు(కశింకోట) నియమితులయ్యారు. కో కన్వీనర్లుగా అనకాపల్లి మండలానికి చింతల నాని, ఆరిపాక సురేష్, కల్లేపల్లి శ్రీనివాసరావు, ఆర్య సోమయాజ శివకుమార్, కశింకోట మండలానికి మామిడి కలితరాకేష్, మజ్జి గణేష్, సుంకర హరికృష్ణ, కోన వంశీలను నియామకమయ్యారు.

సూర్యనారాయణమూర్తి ఉత్సవ విగ్రహ ఊరేగింపు



రాజుపాలెం వీధుల్లో ఉత్సవ విగ్రహ ఊరేగింపు

అనకాపల్లిటౌన్ : స్థానిక రాజుపాలెం సూర్యనారాయణమూర్తి దేవాలయానికి కశింకోట మండలం గవరపేట వీధికి చెందిన వేగి దొరబాబు దంపతులు సూర్యనారాయణమూర్తి ఉత్సవ విగ్రహాన్ని దేవాలయ చైర్మన్ కొణతాల బాబూరావు చేతుల మీదుగా ఆదివారం అందించారు. ఈ ఉత్సవ విగ్రహాన్ని రాజుపాలెం పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రూ.80 వేలుతో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని ఆలయానికి అందించిన దొరబాబు దంపతులను అభినందించారు. స్వామివారి ఊరేగింపులో తోడపెద్దుసేవ, కోలాటం, తప్పెటగుళ్లు, సన్నాయి మేళాలతో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్, గొల్లవిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమణ, చిరంజీవి, గుర్రం సత్యారావు, ఆదిబాబు, నగిరెడ్డి రాంబాబు, మామిడి సూరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

మిత్రుడికి పూర్వ విద్యార్థుల సాయం



అప్పలనాయుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కశింకోట : కశింకోటలో అనారోగ్యంతో కాలు పోగొట్టుకున్న మిత్రునికి సహచర పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచారు. సుమారు 40 ఏళ్ల క్రితం(1982-83 టెన్త్ బ్యాచ్) కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్న తమ సహచర విద్యార్థి కుండల అప్పలనాయుడు కాలు పోగొట్టుకున్న విషయం, కుటుంబ పరిస్థితి తెలుసుకుని అతనికి అండగా నిలవాలని మిత్రులు నిర్ణయించుకున్నారు. తమ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులతో మాట్లాడారు. వారంతా సేకరించిన రూ.70 వేలు నగదును అందించి, ఏదైనా చిరు వ్యాపారం చేసుకోవాలని సూచించారు. అలాగే రూ.5 వేల విలువైన వంట సామగ్రి అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రభాకర్, సీహెచ్‌వీఎస్ఎన్ రాజు, డి.సత్యారావు, సత్యకుమార్, అచ్చయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన ఆహారంతో ఆరోగ్యం



వైద్యుడు విద్యాసాగర్‌ను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

అనకాపల్లిటౌన్ : పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా జీవించవచ్చని విశాఖ ఒమేగా ఆస్పత్రి క్యాన్సర్ వైద్యుడు దూసి విద్యాసాగర్ అన్నారు. స్థానిక వాకర్స్ అండ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున నెహ్రూచౌక్ నుంచి పెరుగుబజారు జంక్షన్, రింగ్‌రోడ్డు, రామచంద్ర థియేటర్ మీదుగా జార్జిక్లబ్ వరకూ లాంగ్‌వాకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ కలుషితమైన ఆహారం తీసుకోవడంతో అన్ని వర్గాల ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని ఆయన కోరారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యున్ని క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వై.సాంబశివరావు, కార్యదర్శి రాపేటి నారాయణరావు, కోశాధికారి డాక్టర్ కె.విష్ణుమూర్తి, క్లబ్ సీనియర్ సభ్యులు నల్లల దేవుళ్లు, కేవీవీ సత్యనారాయణ, శరగడం నూకరాజు, గంటి రవి, కొణతాల పూర్ణచంద్రరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రమ్మా.. చల్లంగ చూడమ్మా..



దళాయిపాలెంలో కొలువైన శ్రీరామచంద్రమ్మ అమ్మవారు

పరవాడ: వాడచీపురుపల్లి ప్రజల ఆరాధ్య దైవం రామచంద్రమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రామచంద్రమ్మ అమ్మవారిని వాడచీపురుపల్లి వాసులతో పాటు 14 శివారు గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. కోరిన కోర్కెలను నెరవేర్చే తల్లిగా అమ్మవారిని ఆరాధిస్తారు. అమ్మవారి పండగను మంగళవారం నిర్వహించనున్నారు. రామచంద్రమ్మను దర్శించుకోవడానికి వాడచీపురుపల్లి పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

విస్తృత ఏర్పాట్లు

అమ్మవారి దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో షామియానాలు, ప్రత్యేకబారికేడ్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు ఉచితంగా తాగునీరు, మజ్జిగ అందజేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చాయి. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ తోరణాలతో అలంకరించారు. పురవీధులు విద్యుత్ తోరణాలతో కాంతులీనుతున్నాయి. నాలుగు చోట్ల భారీ సెట్టింగులు, ఆర్చ్‌లు వేశారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

'స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలి'

అనకాపల్లి రూరల్ : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో శనివారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాళ్ల లోకనాథం డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించి కార్మికుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదాలు జరిగినపుడు అధికార యంత్రాంగం హడావుడి చేయడం తప్ప, ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడడంలో విఫలమవుతున్నారని ఆక్షేపించారు. ప్రమాద సంఘటనలకు కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరి కూడా కారణమేనని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పక్కాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

200 మందికి కళ్లద్దాల పంపిణీ



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కశింకోట : మండలంలోని జెట్టపురెడ్డితుని గ్రామంలో రాంకో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యురాలు పి.ప్రవీణ సుమారు 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 200 మందికి కళ్లద్దాలు అందించారు. సర్పంచ్ కోన అరుణ, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కోన నాగేశ్వరరావు, రాంకో ప్రతినిధి కె.రవికుమార్, స్థానిక నాయకులు కె.వి.వి.సత్యనారాయణ, మజ్జి గణేష్, ఎస్.వి.నాగేశ్వరరావు, మునగపాక గోవింద తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఎల్‌వోలతో సమావేశం నేడు

అనకాపల్లిటౌన్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్థానిక గాంధీనగరం జీవీఎంసీ కల్యాణమండపం మేడపై సోమవారం ఉదయం 10 గంటలకు పట్టణ, మండల పరిధి బూత్ స్థాయి అధికారుల(బీఎల్‌వో)లతో సమావేశం నిర్వహించనున్నట్టు డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీరామ్మూర్తి ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ, తహసీల్దార్ గంగాధరరావు, జెడ్పీ వెంకటరమణ, ఇన్‌చార్జి ఎంపీడీవో ధర్మారావులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి పట్టణ, మండల పరిధిలో ఉన్న 220 మంది బీఎల్‌వోలు, 25 మంది సూపర్‌వైజర్లు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి



ఇంటింటా ధర్మ ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మునగపాక: హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి.రమణ కోరారు. మండలంలోని వాడ్రాపల్లిలో ఆదివారం సమరసత సేవా ఫౌండేషన్ సభ్యత్వ నమోదు, కరపత్రా పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ టీటీడీ ఆర్థిక సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ మత్స్యకార గ్రామాల్లో 502 దేవాలయాలు నిర్మించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, జోగినాయుడు, కో-కన్వీనర్ మళ్ల రఘు,మళ్ల శేషు, ధనలక్ష్మి,కాండ్రేగుల నూకప్పారావు, కుమారి, సూరిశెట్టి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక యాత్రకు ప్రశాంతి విద్యార్థుల ఎంపిక

అచ్యుతాపురం(అనకాపల్లి): ఢిల్లీలో నిర్వహించనున్న వైజ్ఞానిక యాత్రకు అచ్యుతాపురం మండలంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి 24 వరకూ నిర్వహించే ఈ యాత్రలో భాగంగా ఢిల్లీ ఐఐటీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయాన్ని సందర్శించనున్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైజ్ఞానిక యాత్రకు తమ విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

పొగమంచు వాతావరణం



ఉదయం 9 గంటలకు పొగమంచు, మబ్బుల మాటున సూర్యుడు

కశింకోట : కశింకోటలో రెండో రోజు ఆదివారం కూడా పొగమంచు కురవడంతో ప్రజలు, రైతులు ఇబ్బంది పడ్డారు. ఇక్కడ శనివారం దట్టంగా పొగమంచు ఆవహించిన విషయం తెలిసిందే. అలాగే రెండో రోజు కూడా పొగ మంచు వాతావరణమే కొనసాగింది. తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు ఇదే పరిస్థితి. సూర్యోదయం కూడా కాన రాలేదు. దీంతో పొలాలకు రాకపోకలు సాగించే రైతులు, మామిడి చెట్లు పూత స్థాయిలో ఉన్నవారు కొంత ఆందోళన చెందారు.

ఘనంగా గౌరమ్మ నిమజ్జనం



కశింకోట వీధుల్లో రథంపై గౌరమ్మ ఊరేగింపు



శారదానదిలో గౌరీపరమేశ్వరుల నిమజ్జనం

కశింకోట : కశింకోటలో ప్రసిద్ధి చెందిన గౌరీపరమేశ్వరుల(గౌరమ్మ) ఉత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దనున్న ఆలయం నుంచి గౌరమ్మను రథంపై దాడి వారి వీధి, గవరపేట మధ్య వీధి, పెద్దగుమ్మం వద్ద శారదానది ఒడ్డు వరకు ఊరేగించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై రథాన్ని త్రాడుతో ముందుకు లాక్కుంటూ వెళ్లారు. ఆర్కెస్ట్రా పాటలు, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు సాగింది. దారి పొడవునా భక్తులు అమ్మ వారిని దర్శించి పూజలు చేశారు. అనంతరం నది ఒడ్డున గౌరమ్మకు వేద మంత్రాల నడుమ పూజలు చేసి సంప్రదాయంగా నదిలో నిమజ్జనం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. ఉత్సవంలో అంధులు పలుచోట్ల పాడిన పాటలు ఆహూతులను అలరించాయి. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు వేగి గోపీకృష్ణ, పెంటకోట రాము, వేగి దొరబాబు, భీశెట్టి ఆనంద్, కోయిలాడ నాగు, తదితరులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సిఐ రవికుమార్, ఎస్ఐలు ఎ.ఆదినారాయణరెడ్డి, జె.నాగేశ్వరరావు బందోబస్తు పర్యవేక్షించారు.

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



రోగికి మందులచీటీ రాస్తున్న వైద్యురాలు దేవిప్రభాకర్, చిత్రంలో కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి

అనకాపల్లిటౌన్ : కంటి చూపు మందగించకుండా ఉండాలంటే ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రి కంటి వైద్యురాలు పి.దేవీప్రభాకర్ అన్నారు. స్థానిక భీమునిగుమ్మం ఆది ఆంధ్ర సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన రోగులకు కంటి ఆపరేషన్లు చేస్తున్నట్టు తెలిపారు. వైద్యురాలు దేవీప్రభాకర్ మాట్లాడుతూ దుమ్ముధూళి కళ్లల్లో పడకుండా వైద్యుల సూచనల మేరకు కళ్లద్దాలు వాడాలని, ఉదయం, రాత్రి సమయంలో చల్లని నీటితో కంటిని తుడవాలని సూచించారు. కంటి సమస్య ఉన్నట్లయితే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు చేయగా 42 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. రోగులకు అన్ని పరీక్షలు చేసిన తరువాత విశాఖ శంకర్ ఫౌండేషన్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్టు వెల్లడించారు. వైద్యశిబిరంలో రోగులకు కావాల్సిన మందులను తాటికొండ జీవన్ ఉచితంగా అందించారు. కార్యక్రమంలో రాజా ఆప్టికల్స్ అధినేత పూసర్ల రాజా, వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు తాటికొండ రమేష్, సభ్యులు కడిమిశెట్టి రాము, కె.వి.సత్యనారాయణ, కొత్తా గోపాలకృష్ణ, గుండా రమేష్‌గుప్తా, బత్తుల సతీష్, ఆది ఆంధ్ర సంఘం అధ్యక్షుడు బెల్లాన నూకరాజు, సభ్యులు నడుపూరు శ్రీను, బెల్లాన వెంకట శివాజీ, సారికి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి కామాక్షిదేవి ఆలయ వార్షికోత్సవాలు

- 18న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



ఆలయ వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీ కామాక్షిదేవి ఆలయంలో ఈ నెల 16 నుంచి 19 వరకు ఆలయ వార్షికోత్సవాలు, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 29వ ఆరాధన, మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు పట్టణ కార్పెంటర్స్ సంఘం అధ్యక్షుడు వానపల్లి కోటేశ్వరరావు అన్నారు. కామాక్షిదేవి ఆలయంలో ఉత్సవ కరపత్రాలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న గవరపాలెం కామాక్షమ్మ ఆలయం నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం బయలుదేరుతుందన్నారు. పట్టణంలోని పురవీధులగుండా స్వామివారిని ఊరేగించి విజయరామరాజుపేట రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద నున్న స్వామివారి గుడిలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. 19న స్వామి వారి ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు కోసూరి మన్మధరావు, గౌరవాధ్యక్షుడు ఎండపల్లి మోహన్ బ్రహ్మాజీ, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి ఎం.రామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టరూ..

అనకాపల్లిటౌన్ : లంకెలపాలెం-అనకాపల్లి జాతీయ రహదారిలో రోడ్డుపై ఉన్న గోతులను పూడ్చి, రహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సిద్ధార్థ సోషల్ అండ్ కల్చరల్ సర్వీస్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బల్లా నాగభూషణం ఆదివారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులను కోరారు. ఈ రహదారిలో పెద్దపెద్ద గోతులు ఉండడంతో భారీ వాహనాలు పాడైపోవడమే కాకుండా ద్విచక్రవాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డులో గత ఏడాది కాలంలో సుమారు 30 మంది క్షతగాత్రులుగా మిగిలినట్టు తెలిపారు. కొప్పాక జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వీధికాలువలు ప్రవహిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



మొక్కలు నాటుతున్న మళ్ల బుల్లిబాబు

కశింకోట : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ అన్నారు. ఇక్కడి సాయినగర్‌లో అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సత్యనారాయణ, బీరా వినోద్‌కుమార్, వై.సూరిఅప్పారావు, కర్రి హనుమంతరావు, పి.ఉమామహేశ్వరరావు, విశ్వ భారతి కళాశాల కరస్పాండెంట్ మళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

పరవాడ: పరవాడ-గాజువాక రహదారిలో స్థానిక బాలికల వసతి గృహం వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.రాంబాబు(35) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. స్థానిక జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్న రాంబాబు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పరవాడ నుంచి కాలనీకి వెళుతున్న క్రమంలో వాహనం అదుపు తప్పడంతో వసతి గృహం సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాంబాబు తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని యువకులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com